## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక



క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476





మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 158 | బుధవారం | 04-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 158 | Wednesday | 04-03- 2026 | Price: ₹3/- | Pages: 8


# ఆగని యుద్ధం

## దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా





### ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు

**టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయెల్ బాంబుల దాడి**

**కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్`రేజా హతమైనట్లు ప్రకటన**

**ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి**

టెహ్రాన్, మార్చి3:
ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధ[illegible]తం చేసింది. సోమవారం రాత్రి

మిగతా 2లో




# ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్

**ఈనెల 6 నుంచి జూన్12వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక**

**99 రోజుల పాటు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం**

**వార్డు సభ్యులు మొదలు మేయర్ల వరకు అందరూ పాల్గొనాల్సిందే**

**జిల్లా కేంద్రాల్లో వారికి మెటీరియల్‌లో ఒకరోజు శిక్షణ**

**సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి**

**సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన**

**ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి**

**కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం**

హైదరాబాద్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):
99 రోజుల ప్రజా పాలన` ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో



## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు?

**మోదీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట**

**ప్రధానిపై మండిపడ్డ రాహుల్ గాంధీ**


3

## హర్ముజ్ జలసంధి మూసివేత


**ఎవరైనా వెళితే పేల్చేస్తాం**

**ఇరాన్ వార్నింగ్‌తో చమురు సంక్షోభం**

టెహ్రాన్, మార్చి3:
పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది. హోర్ముజ్ జలసంధి ని



మిగతా 2లో



## మృతదేహాన్ని పీక్కు తిన్న కుక్కలు

**జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రి ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్**

3

## పూటగడవాలంటే.. అప్పు చేయాల్సిందే

**తెలంగాణ ప్రభుత్వంలో ఖజానా ఖాళీ**

**డబ్బులు లేవంటూ హామీలకు ఎగనామం**

**ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ**




హైదరాబాద్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):
అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి


మిగతా 2లో

## కనువిందు చేసిన చంద్రగ్రహణం

**ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం**

న్యూఢిల్లీ, మార్చి3:
ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా,





మిగతా 2లో



## పవర్ ఫుల్ డిమాండ్

**విద్యుత్ వినియోగంలో అరుదైన మైలురాయి**

**వేసవి ప్రారంభంలోనే 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్**

**పటిష్ట విద్యుత్ విధానం అవలంబించడంతోనే సాధ్యం**

హైదరాబాద్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):
వేసవి మొదలై అప్పుడే ఎండలు ముదురుతున్నాయి. గత మూడు రోజులుగా ఎండల తీవ్రత క్రమంగా

మిగతా 2లో

## ముగ్గురు భారత నావికుల మృతి

**పశ్చిమాసియా ఘర్షణలు**

3





## రాజ్యసభకు నితిన్ నబిన్

**బీహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక**

**మొత్తం 9మంది అభ్యర్థులను ప్రకటించిన పార్టీ**

న్యూఢిల్లీ, మార్చి3:
ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,`అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,`ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ,`హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,`

మిగతా 2లో



## ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

**బీబీనగర్ మండలం గొల్లగూడెంలో విషాదం**

భువనగిరి, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):
కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా

మిగతా 2లో

తరువాయి పేజీ..




# ఆగని యుద్ధం

పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు. తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్‌రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్‌రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్టక్చరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

## హర్ముజ్ జలసంధి
# మూసివేత

మూసివేశామని, నౌకలు దానిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది. హార్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. హోర్ముజ్.. ప్రపంచ ఇంధనానికి జీవనాడి వంటిది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదోవంతు రవాణా అవుతోంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయం అయినా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎలఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇంతటి కీలకమైన జలసంధి మూసుకుపోతే.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ఇప్పటికే ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు ధరలు భగ్గుమంటు న్నాయి. కాగా.. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే హోర్ముజ్‌ను మూసివేసినట్లు ప్రకటించింది. డేటా అండ్ అనలిటిక్స్ సంస్థ కెప్లర్ గణాంకాల ప్రకారం.. సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఇప్పటికే ఈ హోర్ముజ్ నుంచి వెళ్లేందుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు హోర్ముజ్ తూర్పువైపున 60 ట్యాంకర్లు వేచిచూస్తున్నాయి. ఇదిలాఉంటే, ఫిబ్రవరి మధ్యలో సైనిక విన్యాసాల కోసం జలసంధిలో కొంతభాగాన్ని ఇరాన్ మూసివేయగా.. అప్పుడు చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి.

## ఇద్దరు పిల్లలను చంపి
# తల్లి ఆత్మహత్య

బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. సోమవారం నాడు ఐశ్వర్య కుటుంబసభ్యులు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు. కానీ అదే రోజు రాత్రి ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపి రాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్



99 రోజుల 'ప్రజా పాలన' ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి సంబంధించిన ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేంనరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సభల్లోనూ తనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సుప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లబ్దిదారులవివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్దిని ప్రజలకు వెల్లడించాలని సిఎం కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వమెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలు ప్రభుత్వ మెడికల్ కళాశాలల కేరిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం లబ్దిదారుల ముఖ గుర్తింపు చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ది జరగాలి. అదే సమయంలోఅనర్హులు లబ్ది పొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించ గలిగాం అని అన్నారు. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ది పొందారు. రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలుబస్సులు, ఇతరవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి. ఆర్టీసీ బస్సు డ్రైవర్లతో పాటు లారీలు, ఇతర సరకురవాణా వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలునిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలునిర్వహించాలి.. రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదం జరిగేస్థలాలవివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతరజాగ్రత్తలుతీసుకోవడం చేయాలని సిఎం సూచించారు. ఓఆరఆర్, ఓఆరఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొని జరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలన్నారు. మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి. అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. మూడు కార్పొరేషన్ల తో పాటు నగరాలు, పట్టణాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్‌స్హాస్టళ్లవివరాలు నమోదు చేసుకోవాలి. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలి. వాటి యాజమాన్యాల కు జవాబుదారీతనం ఉండాలి... పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యతవహించాలి.. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లోస్జబెక్ట్‌టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ భూసార పరీక్షలుచేపట్టిసకాలంలోరైతులకు వాటి సమాచారంఅందజేయాలి.. ఏ భూమిలో

## పూటగడవాలంటే..
# అప్పు చేయాల్సిందే

శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(ªSºªSఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్-నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆరఆర్-ఆరఆరఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి-మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్-ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆరఆర్-ఆరఆరఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆరఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బ్జడెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాజ్యసభకు
# నితిన్ నబిన్

పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు. తారేష్ గోవాలా అసోంలోని డిబ్రూగఢ్ జిల్లా దులియాజన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. శివేష్ కుమార్ ఇంతకుముందు బిహార్‌లోని అజియోన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. రాహుల్ సిన్హా బీజేపీ పశ్చిమబెంగాల్ విభాగం మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. లక్ష్మి వర్మ ఛత్తీస్‌గఢ్ బీజేపీలో సీనియర్ మహిళా నేతగా ఉన్నారు. పార్టీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్ (బీజేడీ) సభ్యుడిగా ఉండేవారు. అయితే 2024లో ఆ పార్టీకి, రాజ్యసభ సీటుకు ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉప ఎన్నికల్లో అదే స్థానానికి ఆయన పోటీ చేసి తిరిగి ఎన్నికయ్యారు.

## పవర్ ఫుల్
# డిమాండ్

పెరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ వినియోగంలో మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 11:01 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. వేసవి కాలం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న తరుణంలో, ఇంతటి భారీ స్థాయిలో విద్యుత్ అవసరం ఏర్పడినప్పటికీ, ఎక్కడా చిన్నపాటి అంతరాయం కూడా లేకుండా సరఫరాను కొనసాగించి రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ సమర్థతను చాటుకున్నాయి. గతేడాది మార్చిలో నమోదైన 15,623 మెగావాట్ల రికార్డును, అలాగే గత నెలలో నమోదైన గణాంకాలను ఈ కొత్త రికార్డు వెనక్కి నెట్టేసింది. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధి, ఐటీ రంగ విస్తరణతో పాటు ఎత్తిపోతల పథకాలు, వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా ఈ భారీ డిమాండ్‌కు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి అవసరాల కోసం రైతాంగం మోటార్లను పెద్ద ఎత్తున వినియోగిస్తుండటం, పట్టణ ప్రాంతాల్లో ఏసీల వాడకం పెరగడం వంటి అంశాలు విద్యుత్ వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చాయి. భౌగోళికంగా చిన్న రాష్ట్రమైనప్పటికీ, విద్యుత్ డిమాండ్ విషయంలో తెలంగాణ ఇప్పుడు రాజస్థాన్ , మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలతో పోటీ పడుతోంది. పంజాబ్, హర్యానా వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉండటం ఇక్కడి ఆర్థిక పురోగతికి నిదర్శనమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ చారిత్రాత్మక ఘనతపై ఉప ముఖ్యమంత్రి , ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. రికార్డు స్థాయి డిమాండ్‌ను సమర్థవంతంగా హ్యాండిల్ చేసిన ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులను , సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రం ఎంతటి భారీ డిమాండ్‌నైనా తట్టుకునేలా సబ్-స్టేషన్ల పటిష్ఠత, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ 19,000 మెగావాట్లను దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, దానికి తగినట్లుగా 'సమ్మర్ యాక్షన్ ప్లాన'తో ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## కనువిందు చేసిన
# చంద్రగ్రహణం

న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాల్లో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చంద్రగ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలు ప్రారంభమయ్యింది. సాయంత్రం 4.34 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడింది. 5.33 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం వీడింది. అయితే, 6.47 గంటలకు గ్రహణం వీడుతుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపించిన ఈ సంపూర్ణ చంద్రగ్రహణం మన దేశంలో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే కనిపించింది.

## రాజ్యసభ రేసులో
# నలుగురు బీసీ నేతలు
### ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పీసీసీ చీఫ్



హైదరాబాద్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):
రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆరఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆరఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

బుధవారం 4 మార్చి 2026

quicktodaynews.com





## తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

### వారంలో ఇది రెండోసారి

**హైదరాబాద్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం.ఈ -మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

### ఘటనలో నలుగురు సిబ్బంది సస్పెన్షన్

**మహబూబ్‌నగర్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీనిపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టడంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. విచారణ అనంతరం బాధ్యులైన నలుగురిని వైద్యారోగ్య శాఖ కమిషనర్ సస్పెండ్ చేసింది. జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు. రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ విషయం తెలిసి బంధువులు కూడా అక్కడకు చేరుకున్నారు. ఈ క్రమంలో మార్చురీలో కుక్కల శబ్దం రావడంతో దగ్గరికి వెళ్లి చూసిన బంధువులకు ఓ కుక్క మృతదేహాన్ని పీక్కుతినడం కనిపించింది. కుటుంబీకులు ఈ ఘటనను వీడియో తీసి, సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఇంత ఘోరమైన పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రాణం తీసిన స్పోర్ట్స్ బైక్ రైడ్ సరదా

### స్నేహితుడితో కలిసి రైడ్ చేస్తుండగా ప్రమాదం

**హైదరాబాద్, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
స్పోర్ట్స్ బైక్‌పై మోజు ఓ ఇంటర్ విద్యార్థి ప్రాణాలు తీసింది. నాగోల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంటర్ పరీక్షలు రాస్తున్న ఇద్దరు స్నేహితుల సరదా బైక్ రైడ్ విషాదంగా ముగిసింది. స్పోర్ట్స్ బైక్‌పై వేగంగా వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. మృతుడు విష్ణువర్ధన్, గాయపడిన విద్యార్థి ఉషాకిరణ్ (16)గా గుర్తించారు. విద్యార్థులిద్దరూ కొత్తపేటలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. సోమవారం మ్యాథ్స్ పరీక్ష రాసిన అనంతరం ఎన్జీవోస్ కాలనీ నుంచి కేటీఎం స్పోర్ట్స్ బైక్ ను అద్దెకు తీసుకున్న ఉషాకిరణ్ (16).. దానిపై రైడింగ్ చేయగా, విష్ణువర్ధన్ వెనక కూర్చున్నట్లు తెలుస్తోంది. ఫొటో సెషన్ కోసం శివారులో రైడ్ చేస్తూ అతివేగంతో వెళ్తున్న సమయంలో బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. విష్ణువర్ధన్ తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉషాకిరణ్‌కు కాలు, చేయి విరిగినట్లు తెలుస్తోంది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫత్తుల్లాగూడ 100 ఫీట్ రోడ్డులో ఈ దుర్ఘటన జరిగింది. ఇదే సమయంలో వారి మరో స్నేహితుడు మణిదీప్ ఫోన్ చేయడంతో ప్రమాద విషయం వెలుగులోకి వచ్చింది. నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విష్ణువర్ధన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన ఉషాకిరణ్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

## బస్సులో అకస్మాత్తుగా మంటలు

### పూర్తిగా కాలిపోయిన బస్సు.. తప్పిన ముప్పు

**విశాఖపట్టణం, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
విశాఖ నగరంలోని రుషికొండ బీచ్ రోడ్డులో మంగళవారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలు అంటుకోగానే డ్రైవర్ చాకచక్యంగా బస్సులో నుంచి దూకి తప్పించుకున్నాడు. నగరంలోని గవర్నర్ బంగ్లా ప్రాంతం నుంచి భీమిలిలోని ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు ఉదయం 6 గంటల సమయంలో బస్సు బయలుదేరింది. రుషికొండ సమీపంలోకి రాగానే ఇంజిన్ భాగం నుంచి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ రాజేష్, వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు నిలిపి కిందకు దిగిపోయారు. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ ఘటనపై పీఎం పాలెం పోలీసులు విచారణ చేపట్టారు.

## అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్

### సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

**అమరావతి, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం భేటీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స' పనుల గురించి సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లు నిర్మించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ఇరువురు చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడిక తీత అంశాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వేసవిలోనే పూడిక తీత పనులు చేపట్టి.. రైతులు పంటలు వేసేలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట' వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.

# ఏజెన్సీ, చిత్తూరుల్లో

# ఏనుగుల సమస్య పరిష్కరించాం

### హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సిఎం

### అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు


### ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్



**అమరావతి, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ - వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు.

# సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

### నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు



**హైదరాబాద్/తిరుపతి, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**
సంపూర్ణ చందగ్రహణం కారణంగా మంగళవారం ఆలయాలు మూతపడ్డాయి. సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాల తర్వాత మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. చందగ్రహణం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని దాదాపు ఆలయాలన్నీ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటలకు వరకు మూసివేసారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. చందగ్రహణం కారణంగా దర్శన సమయాల్లో మార్పులు చోటుచేసు కున్నందున భక్తులు ముందస్తుగా సమాచారం తెలుసుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, సింహాచలం, ద్వారకా తిరుమల అత్యంత ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలతో సహా పలు ఆలయాలు మూసివేశారు. సంపూర్ణ చందగ్రహణం సందర్భంగా తెలంగాణలోని పలు ప్రముఖ ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. నిర్మల్ జిల్లా బాసర ఆలయాన్ని కూడా మూసివేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఉదయం 6.15 నుంచి సాయంత్రం 7.15 వరకు మూసివేసారు. అనంతరం పుణ్యాహవాచనం, సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు దర్శనం అనుమతిస్తారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు కూడా మూసివేసారు. బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు ఆలయం తెరిచి శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, అనంతరం నిత్యపూజల తర్వాత దర్శనాలు ప్రారంభిస్తారు. ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గ్రహణం కారణంగా మూసివేసారు. ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల అనంతరం భక్తులకు అనుమతి ఇస్తారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు మూసివేసారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తులు ఆలయ సమయాలను గమనించి దర్శనానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.



## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు?


### మోదీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట

### ప్రధానిపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి3:**
అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోదీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోదీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం అని అన్నారు. భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోదీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

## పశ్చిమాసియా ఘర్షణలు

### ముగ్గురు భారత నావికుల మృతి



**న్యూఢిల్లీ, మార్చి3:**
పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యుద్ధం వల్ల ప్రభావితులైన భారత నావికులతో ఈ బృందంలోని అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతారన్నారు. నావికుల కుటుంబాలు, షిప్పింగ్ కంపెనీలు, ట్రేడ్ యూనియన్లు, విదేశాలలో ఉన్న భారతీయ మిషన్లు, సంబంధిత పోర్ట్ అధికారులతోనూ ఈ బృందం సమన్వయం చేసుకుంటుందన్నారు.

# సంపాదకీయం

## హార్ముజ్ జలసంధి మూతతో ఆయిల్ తిప్పలు!

పిల్లికి చెలగాలటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా`ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్ముజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మ్యాజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది.ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మ్యాజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎలఎన్‌జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్‌పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్ముజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎలఎన్‌జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హార్ముజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్ముజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్ముజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

### ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం

### ఖమేనీ కదలికలను గుర్తించి..పక్కాగా బాంబింగ్




**వాషింగ్టన్, మార్చి3:**
ఆధునిక యుద్ధవిద్యలో ఇప్పుడు పక్కాగా సమాచార సేవకరణ, దానిని అమలు పర్చడంలో అమెరికా`ఇజ్రాయెల్ విజయం సాధించాయని విదేశీ వార్తా సంస్థలు చెబుతున్నాయి. ముఖ్యంగా పక్కా ప్లాన్‌తో దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంత మొందించడం సంచలనం సృష్టించింది. ఖమేనీ ఎక్కడ ఉంటారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు..? తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారన్న ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది. మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందని అంటున్నారు. కొన్నేళ్ల క్రితమే సుప్రీంలీడర్‌ను తమ టార్గెట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ విÖడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు. టెహ్రాన్‌లోని పెస్టర్ స్ట్రీట్ సవిÖ-పంలోని సుప్రీంలీడర్‌కు చెందిన కాంపౌండ్‌లో రోజూవారీ కార్యకలాపాలను, ఖమేనీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది వాహనాలను పార్క్ చేసిన ప్రదేశాలను ఒక కెమెరాతో నెతన్యాహు ప్రభుత్వం నిత్యం గుర్తించేదని ఆ విÖడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున శనివారం తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సవిÖక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది. ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్`యూఎసఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక విÖడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ విÖడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.

# అమెరికా నెత్తిన భారీగా భారం

### తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు


### ఇప్పటికే రూ.7వేల కోట్లు ఖర్చయినట్లు అంచనాలు



**వాషింగ్టన్, మార్చి3:**
'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా`ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. ప్రస్తుతం అమెరికా`ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో`పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే' అని అమెరికా మేథో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల అంటే దాదాపు రూ.3.1 లక్షల కోట్లకు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎసఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహక నౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.59 కోట్లు చొప్పున ఖర్చవుతుందట. అమెరికా`ఇరాన్ మధ్య సుదీర్ఘ కాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియా లో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత అన్న భయాలు కలుగుతున్నాయి. ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే.

## క్షేమంగా ఇండియా చేరుకున్న పివి సింధు

### బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగిన షట్లర్



**బెంగళూరు, మార్చి3:**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎట్టకేలకు భారత్ చేరుకున్నారు. మంగళవారం ఆమె బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగారు. ఈ విషయాన్ని సింధు 'ఎక్స్'లో వెల్లడించారు. సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నా. గడిచిన కొన్ని రోజులు అత్యంత అనిశ్చిత పరిస్థితులు ఎదుర్కొన్నా. ఎట్టకేలకు ఇంటికి చేరుకోగలిగా. ఈ క్లిష్ట సమయంలో మమ్మల్ని సురక్షితంగా చూసుకోవడం కోసం దుబాయ్ అధికారులు, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఇమిగ్రేషన్ అధికారులు అందించిన సేవలను మాటల్లో చెప్పలేను. వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ప్రస్తుతం విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నా. రీసెట్ అయ్యాక నా భవిష్యత్తు ప్రణాళికల గురించి ఆలోచిస్తా అని సింధు తన పోస్టులో రాసుకొచ్చారు. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం గతవారం ఇంగ్లాండ్ బయల్దేరిన సింధు.. అమెరికా`ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణల కారణంగా దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఉద్రిక్తతల నేపథ్యంలో గత శనివారం నుంచి విమాన సర్వీసులు రద్దు కావడంతో ఆమె ప్రయాణం ఆగిపోయింది. అప్పటినుంచి దుబాయ్‌లోనే సురక్షిత ప్రాంతంలో ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే యూఏఈ, భారత్ అధికారుల సమన్వయంతో అక్కడ చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు

## ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

### మోదీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, మార్చి3:**
ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బ్జడెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ విÖడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

## జంట హత్య కలకలం

## భార్య, అత్తను హతమార్చిన దుండగుడు



**కాకినాడ, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**

తూర్పుగోదావరి జిల్లాలో దారుణం జరిగింది. ఓ వ్యక్తి తన భార్య, అత్తను కత్తితో నరికి చంపాడు. సీతానగరం మండలం బొబ్బిలంకలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను లత, లక్ష్మిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోడదాసి సీతారామరాజు, లత ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లత తన తల్లి లక్ష్మి ఇంట్లో ఉంటోంది. సోమవారం అర్ధరాత్రి అత్తగారింటికి వెళ్లిన సీతారామరాజు.. లత, లక్ష్మిలను కిరాతకంగా నరికి చంపాడు. కుటుంబ విభేదాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన మొదటి భార్యతో పాటు అత్తను కత్తితో నరికి హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. జననివాస ప్రాంతాల్లో ఈ ఘటన జరగడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. చోడదాసి సీతారామరాజు తన మొదటి భార్య లత (30), అత్త గుమ్మడి లక్ష్మి (50)పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం నేరానికి ఉపయోగించిన కత్తిని గోదావరిలో పడేసి సీతానగరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. 15 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న సీతారామరాజు, లతలకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా కొంతకాలంగా విడిగా ఉంటున్నప్పటికీ.. ఒకే వీధిలో నివసిస్తున్నారు. నిందితుడు సీతారామరాజు ప్రస్తుతం మరో మహిళను వివాహం చేసుకున్నాడు. భార్యపై అనుమానమే ఈ ఘటనకు కారణమని పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలోనూ ఓ హత్య కేసులో జైలుకెళ్లి వచ్చినట్లు చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అవయవదానంలో

# రాష్ట్రానికి ఆరోస్థానం

### కేంద్ర గణాంకాలు వెల్లడి: మంత్రి సత్యకుమార్



**అమరావతి, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**

అవయవదానంలో రాష్ట్రానికి ఆరో స్థానం లభించిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా అవయవదానాల్లో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. మంగళవారం జీవన్‌దాన్ కార్యకలాపాలపై మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల్లో రాష్ట్రంలో 64 మందికి కొత్త జీవితం లభించిందని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది అవయవదానంపై స్పందన గణనీయంగా పెరిగిందన్నారు. యువత, మధ్య వయస్సు వారిలో అవయవదానం పట్ల అవగాహన పెరుగుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. అవయవాల కోసం వేచి ఉన్న 5000 మందిలో 50 ఏళ్ల లోపు వారే అత్యధికంగా ఉన్నారని మంత్రి వెల్లడించారు. గత ఏడాది 301 అవయవమార్పిడులు జరిగాయన్నారు. 93 మంది బ్రెయిన్ డెడ్ అయిన వారి నుంచి అవయవాలు సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సల సంఖ్యను మరింత పెరగాలని సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రగతి నగర్ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయములో

### కోటి కుంకుమార్చన యాగ మహోత్సవం

### మార్చి 19,2026 నుండి మార్చి 28 శనివారం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3**

భద్రాద్రి కొత్తగూడెం ప్రగతి నగర్ ఉమామహేశ్వర దేవస్థానంలో మహాయాగం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఇ మహా యాగంలో పాల్గొను భక్తులు చిద్ డాట్ కామ్(సి హె ఐ డి హె. కామ్ )ద్వారా పేర్లు గోత్రములు రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసిన ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి దత్తాత్రేయ శర్మ ఉమామహేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి కోటి కుంకుమార్చన మహాయాగ మహోత్సవాన్ని నిర్వహించ సంకల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది నుండి శ్రీరామనవమి పర్యంతము అనగా మార్చి 19,2026 నుండి మార్చి 28 శనివారం వరకు సకల భక్తజనుల రక్షణార్థం సకల ప్రజలకు సౌభాగ్య ఆరోగ్య ఆనంద ఐశ్వర్యాలు కలగాలని సంకల్పంతో పంచాయతన సహితంగా కోటికుంకుమార్చన మహాయాగమును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.భక్తులు ఈ దైవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ,పూజించి, సేవించి జగదాంబ అనుగ్రహానికి పాత్రులై సౌభాగ్య, ఆరోగ్య, ఆనంద ఐశ్వర్యాలు పొందగలరని కోరారు. రుణ బాధలు, రోగ బాధలు, దాంపత్య సమస్యలు.. ప్రధానమైనటువంటి సమస్యల నివారణ కోసం,పరాభవనామ సంవత్సరములో ప్రజలకు శుభములు లాభములు ఆనందములు సౌభాగ్యములు ఐశ్వర్యములు ఆరోగ్యములు కలగాలని సంకల్పంతో ఈ మహా యాగాన్ని నిర్వహించ సంకల్పించడం జరిగిందన్నారు. భక్తులందరూ కూడా విశేష దేవతా హోమములలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు..పది రోజులు నిర్వహించేటటువంటి కోటి కుంకుమార్చనలో పాల్గొన ధరించిన భక్తులు చిద్ డాట్ కామ్.. యాప్ ద్వారా గానీ, వెబ్ సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పూజ హోమముల వివరమలకై 7330701939,7032117114 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## శ్రీ వానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామి

# తలంబ్రాల సమర్పణలో దళిత, గిరిజన సర్పంచ్లకు అవమానం

**జనగామ, మార్చి 03 (క్విక్ టుడే న్యూస్):**

ఎస్సి సర్పంచ్ తెచ్చిన తలంబ్రాలను ప్రక్కన బెట్టిన పూజారి సంపత్ ఆచార్యులు

అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తుతున్న పూజారిఅధికార కాంగ్రెస్ పార్టీ బీసీలు తెచ్చిన తలంబ్రాలతో స్వామి వారికి పూజలు

సంప్రదాయానికి విరుద్ధంగా గుట్ట క్రింద ఆర్చి దగ్గర పూజలు చేయడం మొదటిసారి

వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కిన పూజారి

కులహంకారి పూజారి సంపత్ ఆచార్యులను వెంటనే సస్పెండ్ చేయాలి పూజారి పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కడవెండి బిఆర్ఎస్ పార్టీ ఎస్సి, ఎస్టీ నాయకుల డిమాండ్పోలీస్ పహారలో తలంబ్రాల కార్యక్రమంజనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ రెవిన్యూ పొట్టిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ వానకొండయ్య లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం కాముని దహనం తర్వాత అర్ధరాత్రి స్వామి వారికి కడవెండి నుండి డప్పు చప్పుళ్ల తో, కోలాటం, భజన పాటలతో, స్థానిక పద్మశాలీలు ఎడ్ల బండి పైన మగ్గం పెట్టి స్వయంగా పట్టు వస్త్రం నేసుకుంటూ హోలీ పండుగ రోజున స్వామి వారికి అంగరంగ వైభవంగా తలంబ్రాల సమర్పణ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుగుతుంది.కాని ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీ వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆనవాయితీని తుంగలో తొక్కడమే కాక దళిత, గిరిజన సర్పంచులను అవమాన పరిచింది. కడవెండి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి భాషిపాక రాములు ఎస్సి మాదిగ, పొట్టి గుట్ట తండా నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జాటోత్ అనిత చందులాల్ ఎస్టీ లంబాడాలు ఎన్నికైనారు. వారిని గుట్ట ప్రధాన పూజారి సంపత్ ఆచార్యులు అవమానపర్చడం మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని దళిత, గిరిజన ప్రతినిధులను అవమానా నికి గురి చేశారు. దేవస్థానం ఉత్సవాలకు ప్రతి సారి ఒక కమిటీ వేసుకొని సంబరాలు జరుపుకునే వారు, ఈసారి మూడు కమిటీలు, అధికార పార్టీ లో రెండు కమిటీలు దీంట్లో ఒకటి రెబల్ గా ఉండగా మరొకటి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎండోమెంట్ విభాగానికి ప్రతిపాధన చేసింది అయినప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ చలామణి చేయాలని ప్రవర్తిస్తుందన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం ఒక కమిటీ వేసుకొని నేనంటే నేను అని వందల సంవత్సరాల నుండి వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కి గుట్ట వద్దకు డైరెక్టుగా తెచ్చిన తళంబ్రాలను దేవస్థాన చరిత్రలో ఎన్నడూ.. గుట్ట క్రింద ఆర్చి దగ్గర పూజలు చేయడం సాంప్రదాయానికి విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై సంపత్ అయ్యగారి ని ప్రశ్నించగా నా ఇష్టం అంటూ అవమానించి తలంబ్రాలను సమర్పించారన్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ కడవెండి గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు, పొట్టిగుట్టతండా సర్పంచ్ జాటోత్ అనిత చందు లాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేరిపోతుల సాయిలు, మాజీ సర్పంచ్ పడమటింటి కొమురయ్య, భాషిపాక అంజయ్యలు మాట్లాడుతూ శ్రీ వానకొండయ్య లక్ష్మీ నరసింహాస్వామి తలంబ్రాల సమర్పణలో దళిత, గిరిజన సర్పంచ్లకు అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడవెండి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎస్సి సర్పంచ్ తెచ్చిన తలంబ్రాల ప్రక్కన బెట్టి, అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తిన దేవస్థానం ప్రధాన పూజారి సంపత్ ఆచార్యులు అధికార కాంగ్రెస్ పార్టీ బీసీలు తెచ్చిన తలంబ్రాలతో స్వామి వారికి పూజలు చేయడం, వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కిన పూజారి కుల అహంకారి పూజారి సంపత్ ఆచార్యులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కడవెండి బిఆర్ఎస్ పార్టీ ఎస్సి, ఎస్టీ నాయకుల డిమాండ్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వర్ధన్నపేట ఏసిపి ఆధ్వర్యంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల పోలీసుల పహారలో స్వామివారికి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.





## వేట్లపాలెం ఘటనలో

# 24కు చేరిన మృతుల సంఖ్య

### చికిత్స పొందుతూ లోవరాజు మృతి

### ఘటనపై విచారణ కమిటీ వేసిన ప్రభుత్వం

**కాకినాడ, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**

వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి 24 మంది మరణించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, ఈగల్ ఐజీ రవికృష్ణ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రమాద ఘటనకు బాధ్యులను గుర్తించాలని జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. నెల రోజుల్లో నివేదిక అందజేయాలని కమిటీని ఆదేశించింది.కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో టపాసులు తయారు చేస్తుండగా ఆదివారం పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ మంటల్లో చిక్కుకుని 23 మంది కార్మికులు సజీవదహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుడుధాటికి మృతదేహాలు.. స్థానిక పంట పొలాల్లోకి ఎగిరిపడ్డాయి. రో వైపు ఈ పేలుడులో తీవ్రంగా గాయపడిన లోవరాజు అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 24కి చేరింది. ఈ ఘటనలో గాయపడిన పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం జరిగిన సమయంలో టపాసుల కేంద్రంలో 70 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మరణించిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. అలాగే గాయపడిన వారికి సైతం నగదును పరిహారంగా అందజేయనున్నట్లు వెల్లడించింది.





# అంగన్‌వాడీలపై దమనకాండ

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంగన్‌వాడీలు

### అక్రమ అరెస్టులను ఖండించిన పది లెఫ్ పార్టీలు

**విజయవాడ, మార్చి3 (క్విక్ టుడే న్యూస్):**

వేతనాలు పెంచాలని కోరుతూ . శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేస్తున్న అంగన్వాడీల పై ధమనకాండను ఖండిస్తూ?. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనాగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ అంగన్వాడీలు మండిపడ్డారు. వేతనాలు పెంచకుండా ప్రభుత్వం అంగన్వాడీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిన్న ఉదయం నుండి 30 గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది అంగన్వాడీలు నిద్రిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున ధర్నా చౌక్ లో వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అరెస్ట్ చేసిన అంగన్వాడీలను, వారి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. దీనికి సంబంధించి మంగళవారం వామపక్షాలు ఓ ప్రకటనను విడుదల చేశాయి. నిద్రపోతున్న అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల మగ పోలీసులు అమానుషంగా వ్యవహరించారని, పిన్నులతో గుచ్చారనీ, మహిళలపైన తాళ్ళువేసి, ముసుగు గుడ్డ కప్పి బలవంతంగా వ్యాన్‌లలో కుక్కారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంగన్వాడీల బ్యాగులు, సెల్‌ఫోన్‌లు తీసుకోనీయలేదు అని చెప్పారు. అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు బి.బేబిరాణి, కె.సుబ్బరావమ్మతో సహా ఆయా సంఘాలకు చెందిన సుమారు వెయ్యి మందిని అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టయిన వారిని సుమారు 100 కిలోమిటర్ల దూరంలో పల్నాడు, ఏలూరు, నూజివీడు జిల్లాలోని నర్సారావుపేట, సత్తెనపల్లి, చాట్రాయి, బుట్టాయిగూడెం వగైరా సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లారని అన్నారు. ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకూ కాలకృత్యాలు తీర్చుకోనీయకుండా, వ్యాన్‌ల నుండి దింపకుండా అంగన్వాడీలను తిప్పారని చెప్పారు. మగ పోలీసులు దారుణంగా మహిళల పట్ల ఈ విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని, ఇది నూటికి నూరుపాళు మానవహక్కుల ఉల్లంఘనే అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు ఆందోళన చేసిన సందర్భంగా ఆనాటి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల ఉద్యమానికి మద్దతు ప్రకటించి, జీతాలు పెంచి న్యాయం చేస్తామని టిడిపి వాగ్దానం చేసింది? కానీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మాత్రం మాట తప్పి సమస్యలు పరిష్కరించకపోగా ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని, దీన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా నిరసిస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల తదితర డిమాండ్లను పరిష్కరించాలని పది వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.







## ఆదర్శ యువకునికి ఘన సన్మానం



**నార్కట్ పల్లి, మార్చ్ 3(క్విక్ టుడే న్యూస్ ):**

దాదాపు ముప్పై ఐదు సార్లు రక్త దానం చేసి ఎందరో ప్రాణాలు నిలిపిన, సామజిక స్పృహ కలిగిన ఆదర్శ యువకుడు నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన రామోజు శ్రీకాంత్ చారి జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసిన, నార్కట్ పల్లిమండల మెడికల్ షాపుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు. ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సరాబు శ్రీనివాస్. పసునూరి యాదగిరి రెడ్డి, రామోజు నాగ చారి,పాల్వాయి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ యువకునికి ఘన సన్మానం



**నార్కట్ పల్లి, మార్చ్ 3(క్విక్ టుడే న్యూస్ ):**

దాదాపు ముప్పై ఐదు సార్లు రక్త దానం చేసి ఎందరో ప్రాణాలు నిలిపిన, సామజిక స్పృహ కలిగిన ఆదర్శ యువకుడు నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన రామోజు శ్రీకాంత్ చారి జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసిన, నార్కట్ పల్లిమండల మెడికల్ షాపుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు. ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సరాబు శ్రీనివాస్. పసునూరి యాదగిరి రెడ్డి, రామోజు నాగ చారి,పాల్వాయి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు

## ఎంజీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ ఉత్సవాలు

**నార్కట్ పల్లి, మార్చ్ 3, (క్విక్ టుడే న్యూస్ ):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం శాఖ ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ సాంప్రదాయబద్ధంగా హోలీ పండుగను జరుపుకున్నారు. అనంతరం యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ... హోలీ పండుగ ఐక్యత,స్నేహభావానికి ప్రతీక అని అన్నారు,భేదాభిప్రాయాలను పక్కనబెట్టి విద్యార్థులంతా కలిసిమెలిసి ముందుకు సాగాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మోహన్,అజయ్,మౌనేష్ సతీష్,విజయ్,సంపత్,వెంకటేష్ సుధీర్,నగేష్,శంకర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్పల్లిలో ఘనంగా హోలీ వేడుకలు



**నార్కట్పల్లి, మార్చి 3, (క్విక్ టుడే న్యూస్ ):**

నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నార్కట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నార్కెట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ హోలీ పండుగ అనేది ఎటువంటి భేదాభిప్రాయాలులేకుండా వివిధ రంగులతో జీవితం రంగుల మయంగా ఆనందంగా ఉండాలని యువకులకు, మహిళలకు, చిన్నారులకు పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చాలు గౌడ్, రామ్ రెడ్డి, సట్టు సత్తయ్య, కొప్పు శ్రవణ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్స్ జిల్లా మహేష్, మందగిరి, బకరం జానీ, ఆమనగంటి ఐలయ్య, సామ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కంటైనర్‌లో గోవుల తరలింపు

### వెంబడించి పట్టించిన బజరంగ్ దళ్ కార్యకర్తలు

### కంటైనర్ ను వదిలి పారిపోయిన డ్రైవర్

### గోశాలకు ఆవుల తరలింపు

**అడ్డాకుల. మార్చి 3 (క్విక్ టుడే న్యూస్ ):**

కంటైనర్ లో అక్రమంగా గోవులను తరలిస్తుండగా బజరంగ్ దళ్ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం కంటైనర్ ను పట్టుకుని అడ్డాకుల పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాల నుండి కె.ఏ 01 ఏ.ఎం 1978 నెంబర్ గల పెద్ద కంటైనర్ లో అక్రమంగా గోవులను తరలిస్తున్నారని షాద్నగర్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కొంతమంది బజరంగ్ దళ్ కార్యకర్తలు కంటైనర్ ఆపకపోవడంతో కారులో వెంబడించి అడ్డాకుల టోల్ ప్లాజా దగ్గర కంటైనర్ ను ఆపారు. డ్రైవర్ బజరంగదళ్ కార్యకర్తలను చూసి భయపడి కంటైనర్ దిగి పారిపోయాడు. కొంతమంది బజరంగ్ దళ్ కార్యకర్తలు కంటైనర్ నడుపుకుంటూ అడ్డాకుల పోలీస్ స్టేషన్కు తరలించారు. కంటైనర్ ను, అందులోని ఆవులను జడ్చర్ల సమీపంలో ఉన్న గోశాలకు తరలించారు.

# కుర్రో కుర్రో అంటూ కొయ్యదొర వేషధారణలో డ్రగ్స్ గంజాయి రోడ్డు భద్రతపై వినూత్నంగా అవగాహన కార్యక్రమం

**వేములపల్లి, మర్చి 03(క్విక్ టుడే )**

కుర్రో కుర్రో బెజవాడ కనకదుర్గమ్మ పలుకు సమ్మక్క సారక్క పలుకు శ్రీశైలం మల్లన్న పలుకు కొరివి వీరన్న పలుకు జరిగింది చెప్తాను జరగబోయేది చెప్తాను జరుగుతున్నది చెప్తాను , కుర్రు, కొండ దేవత కుర్రు రామన్న లచ్చుమన్న సల్లంగా సూత్తూరు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్పీహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ఈరోజు నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో జరిగే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా కుర్రో కుర్రో అంటూ




కొయ్య దొర వేషధారణలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయి సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని యువత వాటికి దూరంగా ఉండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు భక్తులకు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రోడ్డు భద్రతపైఅవగాహన కల్పించారుఅదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు అలాగే మరుగున పడుతున్న జానపద కళలను కూడా కాపాడడం తన వంతు కర్తవ్యం గా భావించారు

# ఘనంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**వేములపల్లి, మర్చి 03(క్విక్ టుడే )**

నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గల చారిత్రాక దేవాలయం శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని మంగళవారం వేద పండితులు సూర్యనారాయణ శర్మ, సతీష్ శర్మ, బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 300 మంది దంపతులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి



చుట్టుపక్కల గ్రామాలతోపాటు సమీప మండలాల నుంచి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కాదా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచులు, సందీప్, ఎలికట్టి భరత్, ఈవో మృత్యుంజయ శాస్త్రి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మాడుగులపల్లిలో రంగుల కేళి ఒక్కటైన పోలీసులు, అధికారులు విలేకరులు

**మాడుగులపల్లి,మర్చి 03(క్విక్ టుడే )**

మాడుగులపల్లి మండల కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు అపూర్వమైన రీతిలో జరిగాయి సాధారణంగా విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ శాఖ, రెవెన్యూ యంత్రాంగం మీడియా ప్రతినిధులు అందరూ ఒకేచోట చేరి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు.స్థానిక సర్పంచ్ అర్రూరి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎస్సై కృష్ణయ్య ఎంపీడీవో వంశీధర్ పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యే పోలీసులు, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులు, ప్రజల గొంతుకగా నిలిచే విలేకరులు ఇలా అందరూ తమ హోదాలను పక్కన పెట్టి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు మీడియా మధ్య ఉన్న ఆరోగ్యకరమైన సంబంధాన్ని ఈ వేడుక ప్రతిబింబించింది. నిత్యం వార్తల వేటలో ఉండే స్థానిక విలేకరులు, అధికారులతో కలిసి హోలీ ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రంగుల





పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంచాలని, మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఎస్సై, ఎంపీడీవో ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, పోలీస్ సిబ్బంది పత్రికా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యం చేస్తూ సందడి చేశారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలిసి పండుగ చేసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జ్యోతి నగర్ కాలనీలో హోలీ సంబురాలు

**జనగామ, మార్చి 03 (క్విక్ టుడే న్యూస్):**

జనగామలోని హైదరాబాద్ రోడ్ లోని జ్యోతి నగర్ కాలనీలో కాలనీవాసులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కవి, వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు, ఆర్. ఎస్. ఆర్. ఫౌండేషన్ అధినేత రంగరాజు ప్రసాద్ మాట్లాడుతూ రాక్షస రాజైన హిరణ్యకశిపుడు తనను మించిన దేవుడు లేడని గర్వంతో రాజ్య ప్రజలు అందరు తననే పూజించాలని ఏ దేవుణ్ణి పూజించొద్దని రాజాజ్ఞ ఇవ్వడంతో భయపడి ఇష్టం లేకపోయినా హిరణ్యకశిపుని పూజిస్తుంటారు. హిరణ్యకశిపుడు , లీలావతిలకు జన్మించిన కుమారుడు ప్రహ్లాదుడు. ఇతడు పుట్టుకతో విష్ణు భక్తి కలవాడు. విష్ణుద్వేషి అయిన హిరణ్య కశిపుడు కుమారుడైన ప్రహ్లాదుని విష్ణు భక్తిని మాన్పించడానికి శతవిధాల ప్రయత్నించి చివరకు తన సోదరి అయిన హోలికకు ఉన్న వరం ఎంత పెద్ద మంటల్లోనైనా కాలిపోకుండా ఉండే వరం ఉన్నది. దాన్ని ఆసరాగా చేసుకుని చివరి ప్రయత్నంగా హోలిక అల్లుడైన ప్రహ్లాదుని తన ఒడిలో పెట్టుకొని మంటల్లో కూర్చుంటుంది ఆ మంటల్లో హోలిక కాలిపోతుంది విష్ణుభక్తి కలిగిన ప్రహ్లాదుడు విష్ణు అనుగ్రహంతో సురక్షితంగా బయటకు వస్తాడు. అందుకే హోలీ పండుగ ముందు రోజు రాత్రి కాముని దహనం చేస్తారు. హోలిక అనే దుష్ట రాక్షసి



మరణించడంతో అప్పటినుండి మనం హోలీ పండుగను నిర్వహించుకుంటున్నాం. చెడుపై మంచి విజయం సాధిస్తుందని చెప్పడం ఈ పండగ ప్రత్యేకత. మన యొక్క ఆనందాన్ని ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సంతోషంగా ఈ రంగులు చల్లుకున్నట్టే మన జీవితం కూడా రంగుల మాయం కావాలని ఆనందాన్ని వ్యక్త పరచడమే ఈ పండగ గొప్పతనమని తెలిపారు. ముఖ్యంగా ఈ పండుగ రోజు కొన్ని వర్గాల వారు మర్చిపోయిన జానపద కళలను గుర్తు చేస్తూ హోలీరంగ హోలీ చెమ్మకేలిల హోలీ అని పాటలు పాడుతూ ఈ కళలను సంరక్షిస్తున్నారు. ఇది స్వచ్ఛమైన జానపద పండగ అని తెలిపారు. కార్యక్రమంలో రంగరాజు సంధీష , నిహాల్ , తివిష , సుకన్య , స్వర్ణ, సౌజన్య , త్రివేణి , సృజన , మంజుల , షీలా, సునిత , హరిత ప్రూటీ , మింటు , జున్ను కాలనీవాసులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 04 మార్చి 2026

quicktodaynews.com



## హోలీ పండుగ రోజు విషాదం గోదావరిలో ఇద్దరు గల్లంతు





**పినపాక ఆర్ సీ మార్చి 3 ( క్విక్ టు డే న్యూస్).**

హోలీ పండుగ రోజున మణుగూరు పద్మ గూడెం గ్రామానికి చెందిన సుమారు 15 మంది పోలీస్ సంబరాలు చేసుకొని గోదావరి స్నానానికి వెళ్లి నదిలో దిగి స్నానం చేస్తున్న వీరిలో ముగ్గురు పద్దం సాంబశివరావు, పద్ధం ప్రకాష్, గుండి నాగేశ్వరరావు ఈత కొడుతూ గోదావరి నది పాయ అవతలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంతంలో వీరు ముగ్గురు మునిగి పోతుండగా పద్ధం ప్రసాద్ నీటిలో పరిగెత్తుకెళ్ళి పద్దం సాంబశివరావును,పద్దం ప్రకాష్ ను,కాపాడి అనంతరం మూడో వ్యక్తి గుండి నాగేశ్వరావుని కాపాడే క్రమంలో ఇరువురు మునిగి గల్లంతైనట్లు వారితోపాటు వచ్చిన వారు తెలిపారు.సమాచారం అందుకున్న మణుగూరు సిఐ నాగబాబు, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీసు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం గల్లంతయిన వారి ఆచూకీ దొరకలేదు.

## గోదావరి పుష్కర ఘాట్‌లను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి

### రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు



**రామగుండం మార్చి 03**

గోదావరిఖని లో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్, గోదావరిఖని సబ్ డివిజన్ అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లంపల్లి ప్రాజెక్ట్, గోలివాడ, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గోదావరి బ్రిడ్జ్ సమీపంలోని గోదావరి పుష్కర ఘాట్‌లను పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి గోదావరి తీర ప్రాంతాల్లో పుష్కరాలు ఏర్పాట కోసం తీసుకుంటున్న చర్యల ఏర్పాట్ల పై పూర్తిస్థాయి కార్యచరణ రూపొందించాలని పలు సూచనలు చేశారు గోదావరి తీరంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి అవకాశం ఉందని ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, బ్యారికేడింగ్, సీసీ కెమెరాల పనితీరు, లైటింగ్ సౌకర్యం, పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు వంటి అంశాలను డీసీపీ సవివరంగా పరిశీలించారు ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, చిన్నారులు పుష్కర స్నానాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్, ఘాట్ పరిసరాల్లో శుభ్రత, భక్తులు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో పుష్కర ఘాట్‌లను వినియోగించుకునేలా అన్ని శాఖల సమన్వయం తో సమగ్ర ప్రణాళిక రూపొందించి పని చేయాలని అధికారులకు డీసీపీ స్పష్టం చేశారు డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేష్ , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, అంతర్గం ఎస్ఐ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలు పోతే గాని స్పందించరా...

### డబుల్ రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం వీడండి

### నడిరోడ్డుపై నిరసన తెలిపిన ముత్యాల జగన్ రెడ్డి

**గన్నేరువరం, మార్చి 03**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి -- పొత్తూరు రహదారి దుస్థితిని నిరసిస్తూ నడి రోడ్డుపై ఆందోళనకు దిగిన బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి. హ్యాపీ హోలీ అంటూ రంగుల పండుగ జరుపుకుంటున్న పాలకులు, డబుల్ రోడ్డు పై రక్త హోలీ జరుగుతుందని, రోడ్డు పై కూర్చొని మొహం పై రంగు చల్లుకుని హోలీ పండుగ సందర్భంగా వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, శంకుస్థాపనలు చేయడం తప్ప ప్రజలకు మాత్రం గాయాలు, ప్రమాదాలే మిగిలాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగడుతూ, అధికారంలో ఉన్న ఎమ్మెల్యే 100 రోజుల్లో రోడ్డు నిర్మిస్తా అని హామీ ఇచ్చి, ఉన్న రహదారినే చెడగొట్టి, కంకర పోసి ప్రజల ప్రాణాలతో చెలగాడం మాడుతున్నారని ఆరోపించారు. నిత్యం ఆ కంకర రాళ్లు ఎగిరిపడి చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని. తన మొఖంపై ఉన్న హోలీ రంగులా ప్రజల ముఖాలపై రక్తపు మచ్చలు పడుతున్నాయి. ఓట్లేసిన పాపానికి ప్రజలు రక్తం కళ్లతో చూడాలా?" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వర్షాకాలం వస్తే మండలం మొత్తం జలదిగ్బంధనానికి గురవుతుందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ రహదారి కేవలం అసౌకర్యం కాదు-- ఇది ప్రాణహాని అని, ప్రతి రోజు ప్రమాదాల అంచున ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల ప్రాణాలు కూడా విలువైనవేనని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో

### హోలీ పండుగ సందర్భంగా రోడ్ సైడ్ జీవిస్తున్న యాచకులకు పేద ప్రజలకు దాహార్తిని తీర్చిన అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు



**జనగామ, మార్చి 03 (క్విక్ టుడే న్యూస్):**

ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ రోడ్ సైడ్ జీవిస్తున్న యాచకులకు సేవలో భాగస్వామ్యం అవుతూ మీ అమూల్యమైన సమయాన్ని నీ అమ్మ ఫౌండేషన్ కి ఇస్తున్నందుకు అమ్మ పౌండేషన్ టీం సభ్యులులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద రోడ్ సైడ్ జీవిస్తున్న వాళ్లకి అండగా నిలవాలి చేతనైనంత సహాయం అందించాలి అని ప్రజల యువతకు పిలుపునిచ్చారు

**'ముసలితనం!'**

**శాపంకాదు! ఓ వరం..!!**

**విధి విసిరే చివరి అస్త్రం 'ముసలితనం!'**

**వృద్ధాప్యపు బందిలదొడ్డిలో నువ్వు ఒంటరివి.**

**వృద్ధోపనిషత్ లోని ప్రతీ పేజీ 'మసకే', సాయం తక్కువ, సలహాలు ఎక్కువ.**

**మనిషి ఏడో ఋతువే 'వృద్ధాప్యం.'**

**కాలధర్మంలో దేహధర్మమే 'వృద్ధాప్యం.'**

మంచం మీద వెల్లకిలా పడుకొని ఆకాశం వైపు చూస్తూ ఉంటావు. గగనంలో నక్షత్రాలు ఒక్కొక్కటిగా మాయమైపోతూ ఉంటాయి. ఈ లోకంలో పుట్టిన ప్రతీవాడు 'వృద్ధోపనిషత్'లో భాగస్వామి కాకతప్పదు. జీవితం భళ్లున తెల్లవారుతుంది. మెల్లగా చీకటి పడుతుంది. వృద్ధుడికి వెన్నుపై కళ్ళుంటాయన్న ఓ నానుడి వుంది. అంటే వృద్ధాప్యంలో వెనుక చూపే తప్ప ముందు చూపు వుండదు. జీవితంలో మనం ఎన్నో సాధించి ఉండవచ్చు గాక. మన కీర్తి నాలుగు దిక్కులా ప్రసరించి ఉండొచ్చు గాక అయితే వృద్ధాప్యంలో దాన్నెవరూ గుర్తించరు. అసలు పట్టించుకోరు.

ఓ సారి సీనియర్ సిటిజన్ బడిలోకి అడుగుపెడితే సమాజం మన గురించి పట్టించుకోదు. పాత వస్తువులా ఓ పక్కన పడేస్తుంది. 'ఆరోజుల్లో నేను' అంటూ గత వైభవ చర్విత చర్వణం తప్ప భవిష్యత్ ఆలోచన వుండదు. కాళ్ళు, కీళ్ళు, ఒళు ళ్ళ సడలి, కదల్లేక, మెదల్లేక, దేహాన్ని వదల్లేక, ఏమీ చేయలేక, వృద్ధులు పడే మనోవ్యధ అంతా ఇంతా కాదు. వృద్ధాప్యం అనేసరికి అదేదో శాపంగా భావిస్తుంటారు జనం. నిజానికి వృద్ధాప్యం శాపమో పాపమో కాదు. అది ప్రకృతి పరమధర్మం. వృద్ధాప్యం రాగానే బయటివాళ్ళు సరే కుటుంబ సభ్యులు కూడా చులకనగా చూస్తారు. నిన్న మొన్నటిదాకా తలొంచిన వానపాములు సైతం తలెగరేసి, నిలదీస్తాయి. లెక్కలు అడగటం మొదలెడతాయి. 'ఏమండీ/నాన్నగారూ' అంటూ విధేయంగా వుండే భార్యాపిల్లలు కూడా ధిక్కరించడం మొదలు పెడతారు. వాళ్ళేదో పుడింగులన్నట్లు లేనిపోని సలహాలు, సూచనలు ఇస్తుంటారు. ఏంమాట్లాడినా, యేం చేసినా వాళ్ళకు నచ్చదు సరికదా 'చాదస్తం' అంటూ కరివేపాకులా తీసిపారేస్తారు. లోకువగా చూస్తారు. మధ్యతరగతి కుటుంబం అయితే, మనం సంపాదించిన డబ్బు ఆసుపత్రి ఖర్చుల కోసం ఖర్చు పెట్టాలా? లేక చూసీ చూడనట్టు మరణం కోసం వేచి ఉండాలా అన్న ఆలోచనతో మన పక్కగదిలో మనవాళ్ళే చర్చిస్తూ ఉంటారు. అర్ధరాత్రి ఏ నొప్పితోనో నీకు మెలకువ వస్తుంది. పక్కగదిలోని వారికి నిద్రాభంగం చేయాలా వద్దా అన్న ఆలోచనతోనే తెల్లవారుతుంది. ఆరాత్రి నిద్ర కరువవుతుంది.



**చివరి మజిలీ... !**

**మనిషి జీవన ప్రయాణంలో చివరి మజిలీ వృద్ధాప్యం.**

**మనం కాదనుకున్నా కూడా కోరి వస్తుంది వృద్ధాప్యం.**

మనిషి జీవితం ఋతువులతో ముడిపడి వుంటుంది. వసంత ఋతువుతో మొదలయ్యే కాలం శిశిరంతో ముగుస్తుంది. వసంతకాలం మన పుట్టుక అనుకుంటే, శిశిరం వృద్ధాప్యం. వసంతంలో ప్రకృతి ఆకుపచ్చగా, రంగురంగుల పూలతో మురిపిస్తుంది. మనసు ఉల్లాసభరితమవుతుంది. ఇక శిశిరానికొచ్చేసరికి ఆకులు పండి, ఎండి, రాలి, చెట్లు మోడులవుతాయి.

అలాగే వృద్ధాప్యంలో మనిషి దేహం కూడా ఒడలి, ఎండిన మోడవుతుంది. అయితే వృద్ధాప్య దశకు చేరుకున్నారంటే జీవితంలో వాళ్ళు ఎన్నెన్ని చూసివుంటారు. ఎంత అనుభవంగడించి వుంటారో! ఒక్క సారి ఆలోచిస్తే తెలుస్తుంది.అందుకే వృద్ధుల్ని భారంగా కాకుండా గౌరవంగా చూడాలి. వారి అనుభవాన్ని యువతరం చూపుడువేలుగా తీసుకొని ముందుకు నడవాలి. అప్పుడు వాళ్ళ భవిష్యత్తు మహత్తరంగా వుంటుంది. కానీ దురదృష్టం యేమంటే, వృద్ధుల్ని గౌరవించడం అటుంచి అసలు లెక్కేచేయరు. కొందరైతే ముసలాళ్ళను భరించలేక వృద్ధాశ్రమాల పాలు చేస్తారు. ఇవాళ మనం చేసిందే రేపు మన పిల్లలు కూడా చేస్తారన్న సోయి ఏమాత్రం వుండదు. ఏతావాతా వృద్ధాప్యం శాపంగా మారుతుంది. యవ్వనంలో హెల్త్ ఇన్సూరెన్స్ మానేసి ఆ డబ్బు పిల్లల కాలేజీ ఫీజు కట్టేస్తాం. మధ్య వయసులో సంపాదించింది ఖర్చుపెట్టి పిల్లల్ని విదేశాలకు పంపుతాం. నా కొడుకు అమెరికాలోనో, ఇంకేదో దేశంలో వున్నాడనో, కూతురు ఆస్ట్రేలియా లోనో ఇంకేదో దేశంలో ఉన్నదనో గర్వంగా చెప్తూ ఫాల్స్ ప్రిస్టేజి ఫీలవుతాం. అంతా బాగానే వుంటుంది. పిల్లలూ విదేశాల్లో సెటిలైపోయి బాగుంటారు. మన వృద్ధాప్యంలో మాత్రం వాళ్ళు కనీసం చూడటానికి కూడా రారు.



అప్పుడప్పుడు సీజనల్ గా వచ్చే సెల్ ఫోన్ కాల్స్ తోనే సరిపెట్టుకోవాలి. తృప్తి పడాలి. కొడుకో, కూతురో, మనవడో గుర్తొచ్చి, వాళ్ళతో మాట్లాడాలని ఫోన్ చేస్తే 'సారీ! బిజీ.' అంటూ సమాధాన మొస్తుంది. పుట్టిన కొత్తలో పక్క మీద శిశు వు నెలల తరబడి కదలకుండా ఎలా ఉంటుందో, వృద్ధాప్యంలో తిరిగి అదే పరిస్థితి సంభవిస్తుంది. అయితే ఒకటే చిన్నప్పుడు ఆలనాపాలనా చూసుకోవటానికి కన్నతల్లి ఉంటుంది. వృద్ధాప్యంలో ఎవరూ వుండరు. అదృష్టం బాగుంటే అప్పుడప్పుడూ వచ్చి పలకరించే కూతురు తప్పదన్నట్టు సేవలు చేసే కోడలూ వుండొచ్చు.

అనాథాశ్రమంలో అయితే వాళ్ళు కూడా ఉండరు. అయితే ఇది అందరికీ జరుగుతుందని కాదు. కొందరుంటారు అదృష్టవంతులు తల్లిదండ్రుల్ని ప్రేమించే పిల్లలూ వుంటారు. అలాంటివాళ్ళు తల్లిదండ్రులు వృద్ధులైనా నెత్తిన పెట్టుకొని ఎంతో ప్రేమతో చూసుకుంటారు. బతుకంతా బుద్ధిబలం మీద ఆధారపడ్డ వారికి ముసలితనం కన్నా పెద్ద శిక్ష వుండదేమో? బాగా బతికిన మహామహులే ముసలితనం రాగానే దిగజారి హీనమై పోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి అవస్థను తలుచుకుంటేనే భయమేస్తుంది. భగవాన్! ఇలాంటి దురవస్థ ఎవరికీ రాకూడదు. ఇందులో నుంచి అందర్నీ తప్పించు తండ్రీ. వృద్ధాప్యం శాపం కాదు. ఓ వరం. ఏకాంతంలో సంగీతాన్ని వింటూ కాలక్షేపం చెయ్యొచ్చు. ఓపిక, సదుపాయముంటే పెరటి మొక్కల్ని పరిరక్షిస్తూ కాలం గడపొచ్చు. చిన్న పిల్లలుంటే కొద్దిసేపు వారికి ఇంటరెస్టు ఉన్న టాపిక్స్ కబుర్లు చెప్పుకోవచ్చు, ఆడుకోవచ్చు. ఏం చేసినా అఫెక్షన్ బ్యాంక్ లో ఆప్యాయతని క్రెడిట్ చేసుకుంటూ వెళ్ళాలి. ఎప్పుడైతే మనం మానసికంగా ఇలా ప్రిపేర్ అవుతామో.. మన వృద్ధాప్యాన్ని ఓ పది సంవత్సరాల పాటు వాయిదా వెయ్యొచ్చు. కావున ఇప్పటికే సీనియర్ సిటిజన్స్ అయినవారు, భవిష్యత్తులో సీనియర్ సిటిజన్స్ కాబోయేవారు జీవితం మనల్ని ఎలా నడిపిస్తే అలా నడవాలి. అందరూ ఆ దరికి చేరేవారే! కొంత ముందు, కొంత వెనుక. అంతే! ఒక్కొక్క వృద్ధుని అనుభవం ఒక్కో జీవితకాలం. వాళ్ల నుండి ఎంతో నేర్చుకోవచ్చు యువత. డబ్బులు పెట్టినా కొనలేని అనుభవాల సారాంశమే వృద్ధాప్యం. అందరూ బాగుండాలి అందులో మనము కూడా ఉండాలి.

ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, నవీన్ మణి ప్రభాకర్,కొయ్యడ విశ్వ ,, తదితరులు పాల్గొన్నారు

# ప్లాట్లు కోల్పోయిన బాధితులకు నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలి

### ప్రభుత్వం ఆదుకోవాలని తీగుళ్ల రవీందర్ రెడ్డి డిమాండ్

**జనగామ, మార్చి 03 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలో జనగామ నుండి దిద్దేడ వరకు నేషనల్ హైవే జాతీయ రహదారి 365/బి బైపాస్ లో ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించినాక బైపాస్ రోడ్డు పనులు కొనసాగించుకోవాలని ,బాధితుల చేస్తున్న రీలే నిరాహార దీక్ష ఏడవ రోజు కు చేరుకున్న సందర్భంగా దీక్ష లో పాల్గొని తీగుళ్ల రవీందర్ రెడ్డి డిమాండ్




చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాధితులు కాయకష్టం చేసి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి పిల్లల గురించి గత పదిహేను సంవత్సరాల క్రితం ప్లాట్లు సుమారు 350మంది కొనుగోలు చేసుకున్నారు. ఇప్పుడు అధికారులు బైపాస్ రోడ్డు వంకతో బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు పనులు ప్రారంభించారు.పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా బాధితులను రోడ్డుపాలు చేస్తా ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడ ఉన్న సుమారు350 కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు,పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె అమీన్న,సత్య,రహీం,కొమురు,రమేష్,వెలంగిని, జగన్మోహన్,బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లల కేరింతలతో ఆనందాల హోలీ

**కొల్చారం, మార్చి 3,**

కొల్చారం గ్రామంలో హోలీ పండుగ చిన్నపిల్లల కేరింతలతో ప్రత్యేకంగా జరుపుకున్న 9వ వార్డు లో చిన్న పిల్లల ఆటపాటలతో కన్నుల విందుగా కనిపించింది.హోలీ అనేది హిందువుల పవిత్రమైన పురాతన సంప్రదాయం , భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ సెలవుదినం, ఇతర దేశాలలో ప్రాంతీయ సెలవులు కూడా ఉన్నాయి. ఇది ఒక సాంస్కృతిక వేడుక, ఇది హిందువులు మరియు హిందువులు కానివారు ఒకరిపై ఒకరు రంగు నీరు మరియు పొడిని చల్లుకోవడం ద్వారా ఆనందించడానికి మరియు ఇతర వ్యక్తులతో ఆడుకోవడానికి అవకాశాన్ని ఇస్తుంది. ఇది భారత ఉపఖండంలో కూడా విస్తృతంగా ఆచరించబడుతుంది . హోలీని శీతాకాలం చివరిలో, హిందూ చంద్ర-సౌర క్యాలెండర్ నెల చివరి పౌర్ణమి రోజున జరుపుకుంటారు, ఇది వసంతాన్ని సూచిస్తుంది, దీని వలన తేదీ చంద్ర చక్రంతో మారుతుంది.పండుగకు అనేక ఉద్దేశ్యాలు ఉన్నాయి; ముఖ్యంగా, ఇది వసంతకాలం ప్రారంభాన్ని జరుపుకుంటుంది. 17వ శతాబ్దపు సాహిత్యంలో, దీనిని వ్యవసాయాన్ని జరుపుకునే, మంచి వసంత పంటలను మరియు సారవంతమైన భూమిని స్మరించుకునే పండుగగా గుర్తించారు. హిందువులు వసంతకాలం యొక్క సమృద్ధిగా ఉన్న రంగులను ఆస్వాదించడానికి మరియు శీతాకాలానికి వీడ్కోలు చెప్పే సమయం అని నమ్ముతారు. చాలా మంది హిందువులకు, హోలీ పండుగలు తెగిపోయిన సంబంధాలను పునరుద్ధరించడానికి మరియు పునరుద్ధరించడానికి , విభేదాలను అంతం చేయడానికి మరియు గతంలో పేరుకుపోయిన భావోద్వేగ మలినాలను వదిలించుకోవడానికి ఒక సందర్భాన్ని సూచిస్తాయి. ఈ కార్యక్రమాన్ని కొల్చారం గ్రామంలోని 9వ వార్డ్ సభ్యులు చిన్నపిల్లల కేరింతలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొని సంతోషాలను వ్యక్తం చేశారు. ఈ వేడుకలను ఆశ్రిత శ్రీహరి మధుప్రియ రాము నిత్య తదితర వార్డు లోని పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందాలను వ్యక్తం చేశారు.




## ఈనెల 6న సరస్వతి విడుదల

ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'సరస్వతి' ఈటీవీ విన్ సమర్పిస్తోంది. ప్రియమణి, ప్రకాశ్‌రాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'మహిళా ప్రధానమైన సినిమా అని సందేశం ఇచ్చినట్టుగా ఉండదు ఈ చిత్రం. థ్రిల్లింగ్‌గా సాగుతూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది.లో విడుదల కానుంది. దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం'సరస్వతి'. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది.



## నేడు విరోష్ దంపతుల రిసెప్షన్

### ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## అల్లూ వారింట పెళ్లి బాజాలు

### ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్

అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీట లెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ`వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్ట్రీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.





## కేరళ స్టోరీ-2 నుంచి కేరళ తొలగించాలి

### చిత్రంపై హైకోర్టులో మరో వ్యాజ్యం

బాలీవుడ్ నుంచి వచ్చిన 'ది కేరళ స్టోరీ 2' సినిమా టైటిల్ వివాదం కేరళ హైకోర్టులో మరో మలుపు తిరిగింది. ఈ చిత్ర పేరు నుంచి 'కేరళ' అనే పదాలను తొలగించాలని కోరుతూ తాజాగా మరో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కేరళ రాష్ట్రాన్ని ఉగ్రవాదానికి, మతమార్పిడులకు నిలయంగా చిత్రీకరిస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా ఈ సినిమా ఉందని పిటిషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై కోర్టు కూడా స్పందిస్తూ.. సినిమా విడుదలను వాయిదా వేయగా.. చిత్రబృందం డివిజన్ బెంచ్ నుంచి పర్మిషన్ తెచ్చుకుని విడుదల చేసింది. అయితే ఈ సినిమా విడుదలైన అనంతరం సినిమా టైటిల్‌ను మార్చాలంటూ ఒక రిటైర్డ్ సోషల్ సైన్స్ టీచర్, హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఒక మహిళా న్యాయవాది కలిసి పిటిషన్‌ను వేశారు.

## లావణ్య త్రిపాఠి.. సతీ లీలావతి విడుదల వాయిదా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణేష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎలాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసు కోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.




**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com